**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

**తేది : 21 మే, 2022.**

**సుబ్రమణ్యం మృతిపై సమగ్ర విచారణ జరపాలి.**
**ఎమ్మెల్సీ అనంతబాబును అరెస్టు చేయాలి.**
**- సిపిఐ(ఎం) డిమాండ్**

ఎమ్మెల్సీ అనంతబాబు మాజీ కారు డ్రైవరు, దళిత యువకుడు సుబ్రమణ్యం అనుమానాస్పదంగా మరణించినట్లు వచ్చిన వార్తలు తీవ్ర దిగ్భ్రాంతిని కలుగజేస్తున్నాయి. రోడ్డు ప్రమాదంలో మరణించాడని ఎమ్మెల్సీ చెప్పడం, స్వయంగా ఎమ్మెల్సీనే మృతదేహాన్ని తన వాహనంలో తీసుకురావడం, అసలు రోడ్డు ప్రమాదమే జరగలేదని పోలీసులు ప్రకటించడం మొదలగు వార్తలు అనేక అనుమానాలకు, సందేహాలకు తావిస్తున్నాయి. కుటుంబ సభ్యులు కూడా మరణం పట్ల అనేక సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో సుబ్రమణ్యం మృతికి కారణమైన అనంతబాబుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని, ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను బయటకు తీయాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ(ఎం) కోరుతున్నది. మృతుడి కుటుంబానికి రు.25 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని, ఎస్సీ, ఎస్టీ చట్ట ప్రకారం రెండు ఎకరాల భూమి, భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.

సుబ్రమణ్యం కుటుంబానికి సిపిఐ(ఎం) ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి